**ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలలో 2026-27విద్యా సంవత్సరములో**

**6 వ తరగతిలోనికి ప్రవేశము కొరకు పత్రికా ప్రకటనతేది:-28-02-2026**

ప్రకాశంజిల్లాలోని 06 ఆదర్శ పాఠశాలలలో 2026–27 విద్యా సంవత్సరమునకు '6' వతరగతిలో విద్యార్ధులను చేర్చుకొనుటకు తేది 12.04.2026 (ఆదివారము) ఉదయము 10-00 గం.ల నుండి 12 గం.ల వరకు రాష్ట్ర వ్యాప్తముగా ప్రవేశ పరీక్ష నిర్వహించబను జిల్లాలోని ఆదర్శ పాఠశాలలు వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

1) ఆదర్శపాఠశాల, మల్లికార్జునపురం, పి.దోర్నాల మండలం
2) ఆదర్శపాఠశాల, మిట్టమిదపల్లి, మార్కాపూరం మండలం
3) ఆదర్శపాఠశాల, రాచర్ల, రాచర్ల మండలం
4) ఆదర్శపాఠశాల, కనిగిరి, కనిగిరి మండలం
5) ఆదర్శపాఠశాల, శాంతినగర్, దర్శి మండలం
6) ఆదర్శపాఠశాల, ముండ్లమురు, ముండ్లమురు

పై పాఠశాలలయందు తేది **12.04.2026** (ఆదివారము) న ఉదయము 10-00 గం.ల నుండి 12 గం.ల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడును. ఈ ప్రవేశపరీక్ష కు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించబడును ప్రవేశపరీక్ష 5వ తరగతి స్థాయిలో తెలుగు / ఇంగ్లీష్ మీడియం లో నిర్వహించబడును ఆదర్శ పాఠశాలలో బోధనా మాధ్యమము ఆంగ్లములోనే ఉండును. ఈ పాఠశాలలో విద్యనభ్యసించుటకు ఎటువంటి ఫీజులు వసూలు చేయబడవు.

**ప్రవేశ అర్హతలు : -**

1) వయస్సు: ఒ.సి., బి.సి. (OC,BC) కులాలకు చెందిన విద్యార్ధులు 01-09-2014 మరియు31–08-2016మధ్య పుట్టి ఉండాలి. యస్.సి., యస్.టి. (SC,ST) కులాలకు చెందిన విద్యార్ధులు 01-09-2012 మరియు 31–08–2016 మధ్య పుట్టి ఉండాలి.
2) సంబంధిత జిల్లాలలో ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలలో నిరవధికంగా 2024-25 మరియు 2025-26 విద్యా సంవత్సరములు చదివి ఉండాలి. 2025-26 విద్యా సంవత్సరములో 5 వ తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొంది ఉండాలి.
3) దరఖాస్తు చేయడానికి ముందుగా వివరాలతో కూడిన సమాచార పత్రము కొరకు www.cse.ap.gov.in (or) www.apms.ap.gov.in చూడగలరు.

**దరఖాస్తుచేయువిధానము:**

అభ్యర్ధులు పై అర్హత పరిశీలించి సంతృప్తి చెందిన తర్వాత తేది.23-02-2026 నుండి 31-03-2026 వరకు Net Banking /Credit/Debit card లను ఉపయోగించి payment Gateway ద్వారా పరీక్ష రుసుము చెల్లించిన తరువాత వారికి ఒక జనరల్ నెంబరు కేటాయించబడును జనరల్ నెంబరు ఆధారముగా ఏదేని ఇంటర్ నెట్ కేంద్రము లో www.cse.ap.gov.in (or) www.apms.ap.gov.in (Online లో) దరఖాస్తు చేసుకొనవలయును. ఇతర వివరాలకు www.prakasamschooledu.com అను వెబ్ సైట్ ను సందర్శించగలరు.

4) **పరీక్షరుసుము** : OC మరియు BC లకు : రూ. 200/- (అక్షరాల రెండు వందల రూపాయలు మాత్రమే)
SC మరియు ST లకు : రూ. 125/-(అక్షరాలనూట ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)
5) '6' వతరగతి ప్రవేశమునకు పై ప్రవేశపరీక్ష లో OC మరియు BC విద్యార్ధులు 35 మార్కులు,SC మరియుST విద్యార్ధులు కనీసము 30 మార్కులు పొందియుండవలెను. ప్రవేశములు ప్రతిభ ఆధారముగా (ప్రవేశపరీక్షలో పొందిన మార్కుల ఆధారముగా) మరియు రిజర్వేషన్ రూల్స్ ప్రకారము ఇవ్వబడును.
6) ప్రవేశపరీక్ష ప్రశ్నా పత్రము Objective Type లో ఉండును. ఇతర వివరములకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్స్ ని గాని లేక సంబంధిత మండల విద్యాశాఖాధికారి/ఉప విద్యాశాఖాధికారి వారిని గాని సంప్రదించగలరు.

సి.వి.రేణుక
జిల్లా విద్యాశాఖాధికారి
ప్రకాశం జిల్లా, ఒంగోలు

పొందువారు.

I & PR
All News Papers & Electronic Media